APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 20 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 104 | పేజీలు : 12 | వెల : 5/-



## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

2 లో



## సర్వీస్ కమిషన్లు పారదర్శకత పాటించాలి

- ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట
- సమస్యలపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సులో రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నా యని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావి స్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొద లైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్

మిగతా 2వ పేజీలో..



## తిరుగుబాటు నుంచి

# తిరుగుబాట!

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిన నక్సల్స్
- లిస్టులో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

నిషేధిత మావోయిస్టుపార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో 41మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. వీరిలో బెటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీస్థాయి నాయకులు కూడాఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు,

మిగతా 2వ పేజీలో..



## పంచాయితీలకు సెలవ్ పెట్టండి

- ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలకు ప్రిపేర్ కండి
- గులాబీ జెండాను పాత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

**రాజన్నసిరిసిల్ల- నీలగిరివార్త:**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో

మిగతా 2వ పేజీలో..

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి

**హైదరాబాద్- నీలగిరివార్త :**



ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటివరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి 2వ వార్షికో త్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి

మిగతా 2వ పేజీలో..

## ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

- వచ్చే జూన్ నాటికి సీతారామతో నీరు అందిస్తాం
- పాలేరుకు గోదావరి జలాల తరలింపే లక్ష్యం
- జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే సంకల్పంతో పనులు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి





**ఖమ్మం- నీలగిరివార్త :** ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాబోయే జూన్ నాటికి 25 వేల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. టన్నెల్స్ అన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి అన్నదాత లకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పుకొచ్చారు. పాలేరుకు గోదావరి జలాలు వస్తేనే సీతారామ లక్ష్యం పూర్తవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తుమ్మల.మరోవైపు స్వామి నారాయణ స్కూల్ నిర్మాణం జరుగుతోందని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి మంచి మ్యూజియం, పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. జిల్లాను అన్ని విధాలా నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం

మిగతా 2వ పేజీలో..

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త:**



దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్-2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. ఈ రోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో

మిగతా 2వ పేజీలో..

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత



**భద్రాద్రి కొత్తగూడెం, నీలగిరివార్త:**

పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం

మిగతా 2వ పేజీలో..

## సొసైటీ, బ్యాంక్ పదవులు ఊస్ట్

- వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు
- గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు




**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దుచేసినట్లు తెలిపింది. ఈమేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల

మిగతా 2వ పేజీలో..



## ఫోన్ ట్యాపింగ్ కేసు

- ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది

మిగతా 2వ పేజీలో..

# ఫోన్ ట్యాపింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..



సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# సర్వీస్ కమిషన్లు పారదర్శకత పాటించాలి

మొదటిపేజీ తరువాయి..

అం బేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియా మకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధా న్యమివ్వాలి.ఎదురవుతున్న సవాళ్లకు త్వరి తగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్ర పతి అన్నారు. నియామకాల్లో పారదర్శ కత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమి షన్లకు రాష్ట్రపతి ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు.

# ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మంత్రి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న పనులను వివరించారు. పర్యాటక ప్రాంతంగా ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి. ప్రపంచస్థాయి డిజైన్‌తో నగరంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ పూర్తి కావొచ్చిందని వెల్లడించారు. ఖిల్లాకు రోప్ వే పనులు ప్రారంభమయ్యాయని.. జూన్ నాటికి మున్నేటిపై కేబుల్ బ్రిడ్జి పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

మొదటిపేజీ తరువాయి..

రామాలయా నికి రెండు వందల కోట్లు నిధులు కేటా యించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షే మం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవం త్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడు దల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాం డ్ చేశారు.జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజను లకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సిం గరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని..దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరా బాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభా వంతులను వెలికి తీసేందుకు, కొత్త ఆలోచనలకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. సూచించారు.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

- సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీ లందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతా వరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహిం చారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# వికారాబాద్ జిల్లాలో దారుణం

- కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
- ప్రేమించి పెళ్లి .. కట్నం కోసం వేధింపులు
- దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు

**వికారాబాద్- నీలగిరివార్త :** వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నంకోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. వారం క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనూషను పరమేశ్ ఇంటి బయట విచక్షణారహితంగా కొట్టడం అక్కడే సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

- క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు
- మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం
- పోలీసులకు ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభం



**నిజామాబాద్- నీలగిరివార్త:** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసు లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాం కులో పంట రుణం చెల్లించేందుకు తీసు కొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సం పాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్ప డుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది.

# పంచాయితీలకు సెలవ్ పెట్టండి

మొదటిపేజీ తరువాయి..



ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజక`వర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పం చ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచా యతీ ఎన్నికల్లో కొన్నిచోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డా రని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీ టీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొ న్నారు.గ్రామ పంచాయతీకి, మండల పరి షత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్ని కల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లె నా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# తిరుగుబాటు నుంచి తిరుగుబాట!

మొదటిపేజీ తరువాయి..

303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీ నత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్ర ధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణ యం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగి పోయిన వారికి రాష్ట్ర పునరావాస విధా నం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్య లకు రూ.5లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4లక్షలు, సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించను న్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్ల కు పైగా నగదు ప్రోత్సాహకాలు లభిం చనున్నట్లు అధికారులు తెలిపారు.

# సొసైటీ, బ్యాంక్ పదవులు ఉస్ట్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
20.12.2025

# తండ్రియాల సర్పంచ్ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం తండ్రియాల్ గ్రామం నుండి గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన అనూష భర్త గడ్డం ప్రతాపరెడ్డి శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని అనంతరం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తో బిఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీకి తన వంతు సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలో రావడం ఖాయమన్నారు ఇచట టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కథలాపూర్ మండలం గంభీర్ పూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతు శేఖర్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోగా పోతు శేఖర్ ఓడిపోయిన విషయం తెలిసిన అక్క కొక్కుల మమత గుండెపోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు ఇచట బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు

**ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..**

సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీఎన్నికలు

# వచ్చేఏడాది ఆగస్టులో?


















- జీహెచ్ఎంసీలో 3 లేదా4 కార్పొరేషన్ల సంగమం!
- ఔటర్ రింగ్ రోడ్డులోపలిప్రాంతాన్ని
- మూడులేదా నాలుగుకార్పొరేషన్లు
- మొత్తం 300 డివిజన్లుకలుపుకొని మెగాకార్పొరేషన్ ఉంటుందా?
- గ్రేటర్ బెంగళూరుఅథార్టీతరహాలో ఏర్పాటుచేస్తారా?అనేచర్చలు
- గ్రేటర్ బెంగుళూర్ కార్పొరేషన్ తరహాలోఐదుకార్పొరేషన్ల సంగమం
- కార్పొరేషన్ ఏర్పాటుపైఫిబ్రవరిలో ముసాయిదానోటిఫికేషన్జి

**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పాలకమండలి పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనున్నది. అయితే ఎన్నికలు మాత్రం ఆలోపే నిర్వహించే అవకాశం లేదని సీనియర్ అధికారులు చెబుతున్నారు. ఇటీవల నగర పరిధిని విస్తరిస్తూ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లో విలీనం చేసిన విషయం తెలిసిందే. మొత్తంగా మూడు వందల డివిజన్లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మొత్తం 300 డివిజన్లు కలుపుకొని మెగా కార్పొరేషన్ ఉంటుందా? లేక దాన్ని మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విభజించి, గ్రేటర్ బెంగళూరు అథార్టీ తరహాలో ఏర్పాటు చేస్తారా? అనే విషయంలో చర్చలు జరుగు తున్నాయి. బెంగళూరులో ఆ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో చీఫ్ కమిషనర్ను నియమించి గ్రేటర్ బెంగళూరు అథార్టీని ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో హైదరాబాద్లోనూ అనుసరించి, ఒక్కో కార్పొరేషన్కు విడిగా ఒక్కో కమిషనర్ను నియమిస్తారనే చర్చలూ ఉన్నాయి. ఈ పాలనాపరమైన వ్యవస్థను ఒక కొలిక్కి తెచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇతర కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగే సమయంలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తున్నది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది ఆగస్టులోపే హైదరాబాద్ కార్పొరేషన్లకు ఎన్నికలు పూర్తయి నూతన పాలక మండలి వస్తుందని ఒక సీనియర్ అధికారి తెలిపారు జీహెచ్ఎంసీ పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరితో ముగియనున్నది. అయితే ఎన్నికలు మాత్రం ఆగస్టులోపు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.

**ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని మూడు లేదా నాలుగు కార్పొరేషన్లు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పాలకమండలి పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనున్నది. అయితే.. ఎన్నికలు మాత్రం ఆలోపే నిర్వహించే అవకాశం లేదని సీనియర్ అధికారులు చెబుతున్నారు. ఇటీవల నగర పరిధిని విస్తరిస్తూ.. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లో విలీనం చేసిన విషయం తెలిసిందే. మొత్తంగా మూడు వందల డివిజన్లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మొత్తం 300 డివిజన్లు కలుపుకొని మెగా కార్పొరేషన్ ఉంటుందా? లేక దాన్ని మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విభజించి, గ్రేటర్ బెంగళూరు అథార్టీ తరహాలో ఏర్పాటు చేస్తారా? అనే విషయంలో చర్చలు జరుగు తున్నాయి. బెంగళూరులో ఆ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో చీఫ్ కమిషనర్ను నియమించి గ్రేటర్ బెంగళూరు అథార్టీని ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో హైదరాబాద్లోనూ అనుసరించి, ఒక్కో కార్పొరేషన్కు విడిగా ఒక్కో కమిషనర్ను నియమిస్తారనే చర్చలూ ఉన్నాయి. ఈ పాలనాపరమైన వ్యవస్థను ఒక కొలిక్కి తెచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇతర కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగే సమయంలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తున్నది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది ఆగస్టులోపే హైదరాబాద్ కార్పొరేషన్లకు ఎన్నికలు పూర్తయి నూతన పాలక మండలి వస్తుందని ఒక సీనియర్ అధికారి పేర్కొన్నారు.

**ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని మూడు లేదా నాలుగు కార్పొరేషన్లు**

ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో విలీనం చేసిన విషయం తెలిసిందే. మొత్తం 27 కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను విలీనం చేసి 300 డివిజన్లుగా ఖరారు చేసి ముసాయిదా నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. దీంతో పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి ఏకంగా 2050 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగింది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం 6 జోనల్ కార్యాలయాలు ఉండగా వాటిని 12కు, 30 సర్కిల్ కార్యాలయాలు ఉండగా వాటిని 60 కు పెంచిన విషయం తెలిసిందే. మొత్తం జనాభా ఒక కోటి ముప్పై లక్షల వరకు ఉంటుందని అధికారుల ప్రాథమిక అంచనా. డివిజన్ల పరిధి నిర్ణయం, పేర్ల మార్పు, ఇతర అంశాలపై సుమారు 3వేల వరకు రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు అందాయి. వీటిని పరిశీలించేందుకు జోనల్ కార్యాలయాల వారీగా ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించారు. తెలంగాణ హైకోర్టు కూడా డివిజన్ల పై అభ్యంతరాలు స్వీకరించేందుకు రెండు రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో, గడువులోపే వాటిని పరిష్కరించి వారాంతంలోపే 300 డివిజన్లపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు ఉన్నాయి.

**గ్రేటర్ బెంగుళూర్ కార్పొరేషన్ తరహా లో ఐదు కార్పొరేషన్ల సంగమం**

ప్రస్తుతం బెంగళూరు మహానగరంలో బృహత్ బెంగుళూరు మహనగర పాలికే స్థానంలో గ్రేటర్ బెంగుళూర్ అథారిటీని (జీబీఏ)ను ఏర్పాటు చేశారు. దాని పరిధిలో ఐదు మునిసిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. బెంగళూరు సెంట్రల్ సిటీ కార్పొరేషన్లో 63 డివిజన్లు, నార్త్ సిటీ కార్పొరేషన్లో 72, సౌత్ సిటీ కార్పొరేషన్లో 72, ఈస్ట్ సిటీ కార్పొరేషన్లో 50, వెస్ట్ సిటీ కార్పొరేషన్లో 111 డివిజన్లు ఏర్పాటు చేశారు. మొత్తం ఐదు కార్పొరేషన్లలో 368 డివిజన్లు ఉండగా, పరిధి 275 చదరపు మైళ్ళు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చైర్పర్సన్గా, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వైస్ చైర్పర్సన్గా వ్యవహరిస్తున్నారు. జీబీఏ చీఫ్ కమిషనర్ గా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ ఎం.మహేశ్వర్ రావు నియమితులయ్యారు. జీబీఏ పరిధిలోకి వచ్చే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలైన 75 మంది ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఖరారు చేశారు. చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు కేవలం సిటీ డెవలప్ మెంట్ కోసం మాస్టర్ ప్లాన్లు తయారు చేయించడం, ప్రణాళికలు రూపొందించడం, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యతలు నిర్వర్తిస్తారు. కార్పొరేషన్లకు నియమించిన కమిషనర్ల చేత చీఫ్ కమిషనర్ పని చేయించనున్నారు.

**కార్పొరేషన్ల ఏర్పాటు పై ఫిబ్రవరిలో ముసాయిదా నోటిఫికేషన్!**

డివిజన్లు ఖరారు అయిన తరువాత ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ను హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించే సూచనలు ఉన్నాయని చెబుతున్నారు. అలా వీలు కాని పరిస్థితుల్లో నాలుగు కార్పొరేషన్లు కూడా ఏర్పాటు కావచ్చంటున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) కి చైర్మన్గా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. అదే తరహాలో గ్రేటర్ హైదరాబాద్ అథారిటీ (జీబీఏ)కి ముఖ్యమంత్రి చైర్మన్గా, మునిసిపల్ వ్యవహారాల మంత్రి వైస్ చైర్మన్గా వ్యవహరించే అవకాశం ఉందని అధికకారవర్గాలు చెబుతున్నాయి. జనాభా లెక్కలు, కుల గణన జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభం కానుండడంతో జీహెచ్ఎంసీ అధికారులు ఆఘమేఘాల మీద డివిజన్లను పునర్విభజన చేశారు. ఒకసారి జనాభా లెక్కలు ప్రారంభం అయిన తరువాత వార్డుల పునర్విభజన, కొత్తగా ఏర్పాటు చేయడం, పరిధులు నిర్ణయించి ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేయడం సాధ్యం కాదు. ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ నెలాఖరు కల్లా అవసరమైన ప్రక్రియను మొత్తం పూర్తి చేసి, న్యాయపరంగా చిక్కులు రాకుండా చర్యలు తీసుకోనున్నారు. రానున్న ఫిబ్రవరిలో ప్రస్తుత మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన తరువాత కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు పై ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసి ప్రజలు, రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు స్వీకరించనున్నారు. తుది నోటిఫికేషన్, గెజిట్ జారీ చేసిన తరువాత హైదరాబాద్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు లోపు ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఒక సీనియర్ అధికారి వెల్లడించారు.

## నకిలీకులధృవీకరణతోసర్పంచ్

# పదవి ఆందోళనకుదిగినగ్రామస్తులు

- కామారెడ్డికలెక్టర్ కార్యాలయంవద్ద
- అన్నారంగ్రామస్తుల ఆందోళన- సర్పంచ్ పదవినుంచిడిస్మిస్ చేసి మళ్లీఎన్నికనిర్వహించాలని డిమాండ్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయి ఆ వెంటనే ఫలితాలు సైతం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో నకిలీ కుల ధృవీకరణ పత్రంతో సర్పంచ్ పదవికి ఎన్నికైనట్లు గ్రామస్తులు తాజాగా గుర్తించారు. దాంతో జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్దకువారంతాచేరుకుని ఆందోళన బాట పట్టారు. అతడిని సర్పంచ్ పదవి నుంచి వెంటనే తొలగించిమళ్లీ గ్రామ పంచాయతీ ఎన్నిక నిర్వహించాలంటూ కలెక్టరేట్ ఎదుట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని రాజంపేట మండలం అన్నారం గ్రామం ఎస్టీ రిజర్వ్‌డ్‌గా నిర్ణయించారు. ఈ గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రవీందర్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో అతడు సర్పంచ్‌గా విజయం సాధించాడు. అయితే అతడు ఎస్టీ కాదని నకిలీ కుల ధృవీకరణ పత్రం ద్వారా ఈ ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆ తర్వాత గ్రామస్తులు గుర్తించారు. దాంతో శుక్రవారం ఉదయం కామారెడ్డి జిల్లా కలెకర్ట్ కార్యాలయానికి గ్రామస్తులంతా చేరుకుని




ఆందోళన చేపట్టారు.

**సర్పంచ్ పదవినుంచిడిస్మిస్ చేసి మళ్లీఎన్నికనిర్వహించాలనిడిమాండ్**

తప్పుడు కుల ధృవీకరణ పత్రం ద్వారా రవీందర్ ఈ ఎన్నికల బరిలో నిలిచి గెలిచారంటూ విమర్శించారు. అతడిని సర్పంచ్ పదవి నుంచి డిస్మిస్ చేసి గ్రామ పంచాయతీకి మళ్లీ ఎన్నిక నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలోని ఏవోకు అన్నారం గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

# ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి చేస్తా

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా మరియు మహాసభ కార్యవర్గ సభ్యులు ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా, ప్రధాన కార్యదర్శి దారం ఇంద్రసేన గుప్తా, కోశాధికారి పవన్ కుమార్ గుప్తాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆకుల ప్రభాకర్ గుప్తా, తోట బిక్షపతి గుప్తా, బీరెల్లి వేణుగోపాల్ గుప్తా, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం (కో-ఎడ్.) లో పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహణ





నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఓస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా,ఎన్ ఏ సి సి ద్వారా గ్రేడ్‌తో గుర్తింపు పొందిన,ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం (కో-ఎడ్.) లో 2025 డిసెంబర్ 19న కళాశాల ప్రాంగణంలో పట్టభద్రుల దినోత్సవాన్ని గర్వంగా మరియు విద్యా ఉత్సాహంతో నిర్వహించారు. ఈ పట్టభద్రుల దినోత్సవాన్ని బి.ఫార్మసీ (2021%-2025),ఫార్మ్.డి (2019-2025) మరియు ఎం.ఫార్మసీ (2023-2025) పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రధాన అతిథి విద్యా ఊరేగింపు అధికారిక ప్రవేశంతో ప్రారంభమై,స్వాగత ప్రసంగంతో కొనసాగింది. ఈ కార్య క్రమానికి ఎస్.ఎన్.వి.పి.ఎం.వి.చైర్మన్ డా. బి.ప్రభా శంకర్ అధ్యక్షత వహిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జలవనరులు కమాండ్ ఏరియా అభివృద్ధి,ఆహార పౌర సరఫరాల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై పట్టభద్రులను తన ప్రసంగంతో ప్రేరేపించారు. ఈ సందర్భంగా,స్వర్గీయ జి.పుల్లా రెడ్డి స్మారకంగా ఏర్పాటు చేసిన జి.పుల్లా రెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ ను ప్రధాన అతిథి బి.ఫార్మసీలో అత్యధిక శాతం మార్కులు సాధించి, ఓస్మానియా విశ్వ విద్యాలయానికి అనుబంధమైన అన్ని కళాశాలలలో ప్రథమ స్థానంలో నిలిచిన కమిలా ఆఫ్రీన్ (2019-2023) కు ప్రదానం చేశారు.నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టభద్రులను అభినం దిస్తూ, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల కీలక పాత్రను వివరించారు.జీవితాంతం విద్య,నవోత్తమ ఆలోచనలు,నిజాయితీతో సమాజ సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. బి.ఫార్మసీ, ఫార్మ్.డి,ఎం.ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అధికారికంగా అందజేశారు.విద్యా ప్రతిభకు గుర్తింపుగా,ఎం.ఫార్మసీ ఫస్ట్ ర్యాంకర్‌తో పాటు బి.ఫార్మస,ఫార్మ్.డి లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు గా పట్లూరి కృష్ణమోహన్

- నియామక పత్రం అందించిన భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు, ముఖ్య సలహాదారులు గా నియమితులైన పట్లూరి కృష్ణమోహన్ కి బేరి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. నియమితులైన కృష్ణమోహన్ బిసి అధ్యక్షుల ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సంఘాల వారికి న్యాయం చేకూరుస్తానని వారికి ఏ సమస్యలు వచ్చినా రాష్ట్ర కమిటీ తరపున సంప్రదించి వారికి మా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేర్చడమే తన లక్ష్యం

- బొంగునూరి కిషోర్ రెడ్డి
- చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ 120 చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఉంటున్నటువంటి కాలనీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుంది వైద్యంతో పాటు కాలనీలలో నెలకొన్నటువంటి సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు వైద్యంతో పాటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేర్చడమే తన లక్ష్యమని తెలియజేశారు.మమత హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ సైద్ భాయ్ మొహమ్మద్ కాసిం మోసిన్ మహిళా కాంగ్రెస్ నాయకులు ఫాతిమా గారు రచ్చ నాయక్ శ్రీశైలం యాదవ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.





## నరసింహపురం గ్రామసర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన డాక్టర్ - వేమూరి సత్యనారాయణ, ను

- సన్మానించిన ఆకుపాముల నూతన సర్పంచ్ విలాస కవి వసుంధర రమేష్ రాజు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19

మునగాల: మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన,ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నర్సింహాపురం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థిగాపోటీ చేసి సర్పంచ్ గా విజయం సాధించిన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ను వారి నివాసం లో సన్మానించిన ఆకుపాముల గ్రామపంచాయతీ నూతన సర్పంచ్. విలాస కవి వసుంధర రమేష్ రాజు, ఆకుపాముల మాజీ సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు. మాజీఎంపీటీసీ సభ్యులు జిల్లా వెంకటేశ్వర్లు,చింతల శ్రీనివాస్. ఆకుపాముల గ్రామ నూతన ఉపసర్పంచ్ కేసగాని నాగేశ్వరరావు,వార్డు సభ్యులు పచ్చిపాల బాలకృష్ణ, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కాసాని వెంకటనారాయణ గౌడ్, పోలంపల్లి వీరబాబు, తదితరులు పాల్గొని, ఘనంగా సన్మానించారు, సన్మానించిన ప్రతి ఒక్కరికి నరసింహపురం గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, పేరుపేరునా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



## ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతల వినతి

మియాపూర్ నీలగిరి వార్త

మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు మియాపూర్ ట్రాఫిక్ సి ఐ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేశారు.బొల్లారం, బాచుపల్లి వైపు నుండి మియాపూర్ వైపు నుండి వచ్చి కూకట్ పల్లి వైపు వెళ్ళే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు నుండి వెళ్లే విధంగా మళ్లించాలని, దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి కొంత ఉపశమనం కలుగుతుందని దీనికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.రోడ్డు మీదకు వచ్చిన సైన్ బోర్డులను, వ్యాపార సముదాయాల ముందున్న ఫుట్ పాత్ ఆక్రమణలు కూడా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు, గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ , అభిరామ్ లు పాల్గొన్నారు.



## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

హెచ్చరించిన సైబర్ పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్19 నీలగిరి వార్త

క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్లు గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు.

# ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు పరచాలి

## మైనంపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచిగా యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే బాలునాయక్ ప్రదాన అనుచరుడు కొర్ర రాంసింగ్ నాయక్ తన సమీప అభ్యర్థి దేవి పై 37 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.యువజన కాంగ్రెస్ లో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్.అనేక పోరాటాలు చేశారు.ఎమ్మెల్యే బాలునాయక్ ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా రామ్ సింగ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన మైనంపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న రాంసింగ్

- అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

మైనంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఇటీవల విజేతగా నిలిచిన యువజన కాంగ్రెస్ నాయకుడు కొర్ర రామ్ సింగ్ శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువతో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన శిష్యుడిగా విజయం సాధించి వచ్చినందుకు రామ్ సింగ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసం శక్తి వంచన లేకుండా పనిచేసి గ్రామ పంచాయతీకి అభివృద్ధికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తెలిపారు.



## ఏకగ్రీవ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని స్థానిక సంస్థ ఎన్నికల్లో గదరాల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడం పట్ల సర్పంచ్ తో సహా వార్డు సభ్యులను తెలంగాణ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు తూమ్ జైపాల్ రెడ్డి శుక్రవారం శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా ఏకగ్రీవమైన మూడవత్ ధర్మానాయక్ ఉప సర్పంచ్ ఎం. అరుణ, ఒకటవ వార్డు సభ్యురాలైన ఎం గిరిజ, రెండవ వార్డు సభ్యురాలైన ఎం. అరుణ, మూడో వార్డు సభ్యురాలైన జె. భాగ్యలక్ష్మి, నాలుగో వార్డ్ సభ్యురాలైన ఆర్. పద్మ, ఐదో వార్డు సభ్యుడైన ఎం. హన్యా, ఆరో వార్డు సభ్యుడైన ఎం. జంకు లకు శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ రెడ్డి, బొల్లియ ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యాపలపాయ తండా సర్పంచ్ నీల మాకట్లాల్ ను అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట దేవరకొండ నీలగిరి

చందంపేట మండలం యాపలపాయ తండా సర్పంచ్ గా 116 ఓట్లతో విజయం సాధించిన కేతావత్ నీల మకట్లాల్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభినందించి శాలువాతో సన్మానించి సత్కరించారు . ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ టైగర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి దేవరకొండ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సహకారంతో యపలపాయ తండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని నా కోసం కష్టపడి నిరంతరం నా గెలుపు కోసం పనిచేసిన గ్రామ పెద్దలకు,ఉద్యోగస్తులకు మరియు యువతకు నా కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన మిత్రులకు మరియు నా కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.



- ఉప సర్పంచ్ కు మద్దతు ఇచ్చినట్లుగా తప్పుడు పద్ధతిలో సైన్ చేయించిన్రు
- ఆర్ వో అధికారిపై చర్యలు చేపట్టాలి

మర్రిగూడ, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 19:

గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా గెలిచినట్టుగా సంతకాలు పెట్టాలన్న ఆర్వో తమతో ఉప సర్పంచ్ ఎన్నిక కు మద్దతు ఇస్తున్నట్లుగా ఉప సర్పంచ్ తీర్మాన పేపర్ పై సంతకాలు పెట్టించిందని.. తక్షణమే ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు పరచాలని రామ్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానికంగా వారు మాట్లాడారు. రామ్ రెడ్డి పల్లి జీపీ గ్రామపంచాయతీ నుంచి మొత్తం 10 మంది వార్డు సభ్యుల్లో తాము 8 మందిమి గెలిచామని చెప్పారు. 1వ వార్డుకు చెందిన పొగాకు పెద్ద సైదులు ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు ఆర్వో ప్రకటించారని చెప్పారు. తమ సపోర్టు లేకుండా అధికార దుర్వినియోగం చేసి అడ్డదారిలో హడావిడిగా తమతో సంతకాలు చేయించి ఉప సర్పంచ్ ఎన్నిక అయ్యేలా చేసిన ఆర్వో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్. ఇదే విషయమై చండూరు ఆర్డీవో, జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు పరచి, తమను తప్పుదోవ పట్టించిన వారిపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని రామ్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీకి చెందిన 2,3,4,5, 7,8, 9, 10వ వార్డు మెంబర్లు యాదయ్య, పగిళ్ల యాదమ్మ, నాగిళ్ల అంజమ్మ, కొత్త లింగస్వామి, పగిళ్ల వలమ్మ, లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్ గౌడ్, వల్లపు హైమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తప్పుడు పద్ధతుల్లో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నిక అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని కోరారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీ మార్గమే రాజమార్గం
- మునగాల సర్కిల్, సీ.ఐ. డి రామకృష్ణారెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19



మునగాల:ఈనెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితంకుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాల ప్రారంభం

- ముత్యాలమ్మ ఎం పి పి ఎస్ లో
- ప్రారంభించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రేబక

దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలలో పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. అందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని రెండు పాఠశాలలకు అనుమతులు ఇచ్చారు. అందులో దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజార్ ఎం పి పి ఎస్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలను శుక్రవారం దేవరకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బి .రేబక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండలో మొట్టమొదటిసారిగా రెండు పాఠశాలలకు అనుమతులు ఇచ్చారని ముత్యాలమ్మ బజార్ ఎం పి పి ఎస్ పాఠశాలలో నివాస ప్రాంత 20 మంది విద్యార్థులు గుర్తించినట్లు ఆమె తెలిపారు ఇప్పటికే పాఠశాలలో రెండు గదులను మోడల్ రీలింగ్ చేయబడిందని రంగులు బొమ్మలతో ఐదు సంవత్సరాల లోపు ఉన్నటువంటి చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య 1 పూర్వ ప్రాథమిక విద్య 2 ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. చిన్నారులకు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయురాలుచే బోధన చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఠాకూర్, ఉపాధ్యాయుడు ఐడి సల్మాన్ రాజు , పూర్వ ప్రాథమిక విద్య ప్రత్యేక ఉపాధ్యాయిని నవీన, ఆయా రాదా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## గట్టుపల్ ఉపసర్పంచ్ గా కమ్మం లక్ష్మయ్య ఎన్నిక

గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి ,డిసెంబర్ 19:

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ నామని జగన్నాథం ప్యానల్ 10వ, వార్డు సభ్యులు కమ్మం లక్ష్మయ్య ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్ నామని జగన్నాథం నా తోటి వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా మండలంలోని అంతంపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ ఎన్నిక వార్డు సభ్యులు అందుబాటులో లేకపోవడంతో తాత్కాలికంగా వాయిదా పడింది. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచి ఎన్నుకునే క్రమంలో వార్డు సభ్యుల మధ్య రసాభాసగా జరగడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చండూరు సిఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఉప సర్పంచ్ గా ఆంబోతు శారద ఎన్నికయ్యారు. ఎన్నిక సజావుగా జరగడంతో టెన్షన్ తొలిగిపోయింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పూల బొకేలను అందజేసి, శాలువలతో సన్మానించారు.




## విలాసకవిరమేష్ రాజును సన్మానించిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ

- అధ్యక్షులుకొప్పులజైపాల్ రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19

మునగాల: మండల పరిధిలోనిఆకుపాముల గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా సర్పంచ్ విలాసకవి రమేష్ రాజు వసుంధర, కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కోరారు, శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వసుంధర రమేష్ రాజు,ను ఘనంగా శాలువాతో సత్కరించారు, ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ,ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరఫున అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తి అని కొని యాడారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల సహకారంతో మరింత సేవలు అందించాలని రమేష్ రాజుకు సూచించారు, ఈకార్యక్రమంలో కేశగాని వెంకటేశ్వర్లు,కేశగాని నాగేశ్వరావు, మీసాల సురేష్, పచ్చిపాల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు జిల్లా వెంకటేశ్వర్లు, చింతల శీను, కాసాని నారాయణ పోలంపల్లి వెంకటేశ్వర్లు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అదరగొట్టేసిన ఇద్దరు స్నేహితులు( క్లాస్మేట్స్ ) ఉపసర్పంచ్ పదవిని వరించిన క్లాస్మేట్స్ ఇద్దరు,

- "నర్సింహులగూడెం గ్రామ ఉపసర్పంచ్ గా మొగిలిచర్ల సీతారాములు",
- "రేపాల గ్రామ ఉపసర్పంచ్ గా తుమ్మ సతీష్"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19

మునగాల:మండలపరిధిలోని నరసింహులగూడెం, జిల్లా పరిషత్ హై స్కూల్,నందు,చదువుకున్న ఇద్దరు స్నేహితులు నరసింహులగూడెం, గ్రామానికి చెందినమొగిలిచర్ల సీతారాములు, పక్క గ్రామం రేపాల గ్రామానికి చెందిన తుమ్మ సతీష్ ఇద్దరు క్లాస్ మెంట్, డిసెంబర్ 14వ తారీఖున ఆదివారం జరిగిన స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పక్కపక్క గ్రామాలైన నర్సింహులగూడెం, %ఓ% రేపాల గ్రామంలో ,క్లాస్ మెంట్ ఒకే పార్టీ నుండి ఒకేరోజు గెలుపొందిన ఉపసర్పంచ్, పదవిని దక్కించుకున్నారు,ఈసందర్భంగా చిన్ననాటి స్నేహితులు, మొగిలిచర్ల సీతారాములు,తుమ్మ సతీష్, లు మాట్లాడుతూ,గ్రామఅభివృద్ధి లక్ష్యంగా పోటీ చేయడం జరిగిందని జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తామని అన్నారు,రాబోయే రోజుల్లో యువతకు అవకాశాలు కల్పించాలని వారు అన్నారు.



# అద్భుతమైన ఆరోగ్యాన్ని ఆనందాన్నిచ్చేది యోగ

- డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి
- ఈనెల 21న జడ్పీలో యోగ కార్యక్రమాలు నిర్వహణ
- ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 19 :**

ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొంద వచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపు కుం టామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్య కరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటిచెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతి రోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు. డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు మన అంత రంగం లోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 21న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

- జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్ రాజ గోపాల్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 19**

డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 21 న ఉదయం 10.00 గంటలకు ఖమ్మం న్యాయ సేవా సదన్ నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి - మీనాక్షి నటరాజన్ ను

- మర్యాదగా పూర్వకంగా కలిసిన టిపిసిసి
- డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్ గౌడ్.



# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో

- సమర్థ లెర్న్ డివిఆర్ ఎక్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ శిక్షణ కేంద్రాల్లో ఉత్తీర్ణత సాధించిన. - అభ్యర్థులకు సర్టిఫికెట్స్ సర్టిఫికెట్స్ పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని వినాయక గ్రాండ్ ఫంక్షన్ హాల్లో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన సమర్థ లెర్న్ డివిఆర్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహకారంతో వరంగల్లో ఐదు కేంద్రాలలో మహిళలకు పూట శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో ఉత్తీర్ణత కలిగిన వాళ్లకి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిఆర్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఉప్పుల శారద గారు పాల్గొని గత 20 సంవత్సరాల నుండి డివిఆర్ సంస్థ ద్వారా అనేక స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 20000 మందికి పైగా శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించిన పరిస్థితి డివిఆర్ సంస్థకు ఉందని సెంట్రల్ గవర్నమెంట్ స్కిల్స్ ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్టు అనేక జిల్లాల్లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది తోపాటు ప్రతి మహిళకు గిఫ్టుగా సారి ఇవ్వడం జరిగింది దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ డివిఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా మహాసభ సాయన్న సహకారంతో ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాలు ఐదు ఏర్పాటు చేయడం జరిగింది అందులో ఇప్పటికీ ఒక్కొక్క సెంటర్లో 100 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. రెండు బ్యాచ్లకు ఎగ్జామ్స్ ఏర్పాటు చేసి అందులో ఉత్తీర్ణత కలిగిన రెండు వందల మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేయడం ,. మహిళలకి సంబంధించిన పెట్టి గూడ్స్ బ్లౌజెస్ అని నేర్పడం జరిగింది వారికి. టెక్స్టైల్ పార్కులను పీస్ వర్క్ లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తారని అదేవిధంగా తన సొంత పనులు కూడా వినియోగించుకుంటూ ఇంట్లో కూడా పీస్ వర్క్ చేసుకోవచ్చని తన కుటుంబ పోషణకు వినియోగించుకోవచ్చని ల్యాండ్ స్కిల్స్ తో పాటు అనేక రకాల స్కిల్స్ కూడా భవిష్యత్తులో ఏర్పాటు చేస్తామని సెంట్రల్ గవర్నమెంట్ వారికి డి.వి.ఆర్ సంస్థ వారికి సమర్ధ వారికి దుబ్బ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళావతి ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఓలం సదాశివుడు అల్లాడి వీరభద్రయ్య శ్రీరామ్ శ్రీనివాస్ సేవాదళ్ గౌరవ అధ్యక్షుడు పాల మురళీధర్ . యూత్ నాయకులు సుమన్ పల్ల పరమేశ్వర్ ట్రేనర్స్ చిప్ప సరిత శ్వేత సంగతి లత. స్వప్న తో పాటు మహిళా విభాగం అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ సుప్రియ ఉపాధ్యక్షురాలు ఆల్లాడి వనజ. శైలజ . వినీలా సుష్మ. సుజాత మానస రుబీనా తో పాటు 200 మంది మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- ఛాంపియన్ చిత్రం హీరో రోషన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఛాంపియన్ చిత్రం హీరో రోషన్. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్ గాండ్ల స్రవంతి అనంతుల శ్రీనివాస్, దేవాలయ పర్యవేక్షకులు కాంతి కుమార్ తదితరులు ఉన్నారు.



# వరంగల్ నగరంలోని 27వ డివిజన్ కొండ పటేల్ కాలనీ లో

- వర్షాలకు దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినందుకు.
- కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

27 డివిజన్లోని కొండ పటేల్ కాలనీలో వర్షాలకు దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కొండ దంపతులకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన కొండ పటేల్ కాలనీ వాసులు ఇటీవల కురిసిన వర్షాలకి ఇల్లులు మునిగిపోయిన బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి , రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాశాఖ మంత్రి కొండా సురేఖ కి మాజీ ఎమ్మెల్సీ బడుగు బలహీన వర్గాల నాయకులు శ్రీ కొండా మురళీధర్ రావు కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన కొండా పటేల్ కాలనీవాసులు 27 డివిజన్లోని కొండా పటేల్ కాలనీ వాసులకి సుమారు 70 మంది కి పైగా ఇల్లులు నీటిలో మునిగిపోవడం జరిగినది , వారికి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు నాయకత్వంలో నీటిలో మునిగిపోయిన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం 15,000 రూపాయలు వారి వారి అకౌంట్లో జమ చేయడం జరిగినది , ఈ యొక్క ఆనందాన్ని కొండా పటేల్ కాలనీ వాసులు ఫోన్లో బ్యాంకు మెసేజ్ చూసుకుంటూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు... కొండా దంపతులకు ఎంతగానో రుణపడి ఉన్నాం అని చెబుతూ గత 20 సంవత్సరాల నుండి ఇక్కడ ఎటువంటి ఆర్థిక సహాయము ప్రభుత్వ తరపు నుండి తెలవదు, పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొండా దంపతుల నాయకత్వంలో ప్రతి పేదవారికి ప్రభుత్వ స్కీములు ఇంటికి చేరడం జరుగుతున్నది... ఈ యొక్క సంతోషాన్ని కొండా పటేల్ కాలనీ వాసులతో టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఎంతో ఆనందంగా పలకరించడం జరిగినది, ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వర్షాలతో నీట మునిగిన ఇండ్లకు 15000 చొప్పున వారి అకౌంట్లో కొండా దంపతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరంగల్ జిల్లా అధికారులతో మాట్లాడి అకౌంట్లో వేయించడం జరిగింది అని అన్నారు ప్రతి ఒక్కరికి 6 కేజీల బియ్యం అందజేసినట్లు అన్నారు బ్యాంకు పాస్ బుక్కులు చూపిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి, తూర్పు నియోజకవర్గాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటూ కొండా దంపతులు అండగా నిలుస్తున్నారు అని అన్నారు, కాలనీ అధ్యక్షుడు కొండా దంపతులకు ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ కార్యక్రమంలో 27 27 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద గూడ రమ్య కొండా పటేల్ కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజ్ , కమిటీ సభ్యులు ఓడపల్లి రవి, కొండపర్తి శ్రీలత, ఎస్కే రబ్బాని , రేణుక, ఎలగొండ శ్రీనివాస్, పొడిశెట్టి సరళ దేవి, శ్యామల మార్కు, దామర కొండ విజయలక్ష్మి, నాజియా, కాలనీవాసులు చింత స్వరూప, మౌనిక, ఉప్పలయ్య, ఈశ్వర, అనిత, విక్రమ్, వీరస్వామి, జలీల్ రబ్బాని, శ్రీకాంత్, కొండ పటేల్ కాలనీవాసులు కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025

- ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్లో జిల్లా పరిధి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దేవాదాయ, ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి , స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 8 పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కి మార్చ్ ఫస్ట్ తో స్వాగతం పలికి విద్యార్థులు వారి వారి విన్యాసాలతో మంత్రి ని పులకింపజేశారు. సెల్ఫీ పాయింట్ వారి చైతన్యంతో పేపర్ ఫ్లవర్స్ బొకే తో పాటు పేపర్ ఫ్లవర్స్ తో సెల్ఫీ పాయింట్ తయారు చేసి మంత్రి చే ప్రారంభించారు. అనంతరం భాగంగా జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ జాతీయ గీతాలాపన అంతరం టోర్నమెంట్ టార్చ్ ప్రదర్శన, వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డీవో సుమ, బీఎండబ్ల్యూ రమేష్, ఆర్ ఎల్ సి జంగా సతీష్, కార్పొరేటర్ సువర్ణ, మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఖమ్మం జిల్లా టీ డబ్ల్యూజేఎఫ్ మహాసభ

- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల
- విజయవంతం చేయాలని నాయకుల పిలుపు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 19:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా మహాసభ శనివారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టిపాటి రాజశేఖర్, అడ్ హాక్ కమిటీ సభ్యుడు సయ్యద్ ఖదీర్, జిల్లా సెక్రటరీ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహాసభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ , సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టుల ర్యాలీని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జెండా ఊపి ప్రారంభిస్తారు. జెడ్పీ సెంటర్ వద్ద అంబేద్కర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం శ్రీ శ్రీ చౌరస్తా లో శ్రీ శ్రీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. ఉదయం 10గంటలకు తెలంగాణ రాష్ట్ర గేయాలాపనతో మహాసభ ప్రారంభ మవుతుందని చెప్పారు. వృత్తి రీత్యా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఇతర సమస్యలు బి పరిష్కార మార్గాలపై మహాసభ లో చర్చిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు మహాసభకు హాజరై విజయ వంతం చేయాలని టి డబ్ల్యు జే ఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశం లో యూనియన్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దువ్వ సాగర్, కూరాకుల గోపి, షేక్ జానీ పాషా, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కేదాసి కిరణ్, నలుబోల మధుశ్రీ, భారతి, గణేష్, అర్షద్, పాషా ఫయాస్, శరత్, రవి కుమార్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలతో మరోసారి బిఆర్ఎస్ సత్తా ఏంటో చూపించారు

- రాబోయే ఎన్నికల్లో కూడా మరింత ముందుకు వెళ్తాం
- కథలాపూర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి గులాబీకి పట్టంకట్టి... వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా ముందుకు వెళ్లి గులాబీ బలాన్ని చూపించాలని కథలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ముందుగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్లకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వపరిపాలన అందించాలని, ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేసి గెలిపించాలని వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధి ముందుండాలని తెలిపారు. అలాగే రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో మరింత ముందుకు వెళ్లాలని, ఇప్పటి నుండే అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటి జిల్లా జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఓడిపోయిన సర్పంచులు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా రాబోయే ఎన్నికలకు మరింత శక్తివంతంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గెలుపొందిన తాజా బిఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కెయూసి పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు.అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనమకొండ పరిధిలో నివాసం వుంటున్న సబ్బాని రంజిత్ (24), తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలకు చేయడంతో తనకు వచ్చే ఆదాయం తన జల్సాలకు సరిపోక పోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన జైలుకు తరలించారు. జైలు నుండి విడుదలైన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నివాసం వుంటున్నాడు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం వుంటున్న పరిసరాల్లో నివాసం వుంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించిన నిందితుడు ఎవరికి అనుమానం రాకుండా నిందితుడు ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెలఫోన్ చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. తమ ఇంటిలో దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. ఈ రోజు ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా తాను చోరీ చేసిన బంగారు



గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనిఖీ చేయగా చోరీ అయింది అనుకున్నా మిగితా బంగారు ఆభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగింది.ఈ చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు ఎవరైన చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి ప్రజలకు సూచించారు. నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయూసి ఇన్స్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవికుమార్, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్, వంశీ, విశ్వేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేసారు.

# వేములవాడ జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ పుట్టిన రోజు వేడుకలు

- వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ పుట్టిన రోజు సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో మిర్యాల నిహాన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు సౌందర్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్నప్రసనలు పుట్టినరోజు వేడుకలు మహిళ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు తదితర వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బద్దిపోచమ్మ వీధి అంగన్వాడీ టీచర్ మునెమ్మ జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ టీచర్ శోభారాణి ఆయ విజయ మరియు నిహన్ తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫోన్ నెంబర్ వ్యక్తిగత వివరాలు బయట ఇవ్వవద్దు
- సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి
- సైబర్ క్రైమ్ నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**డిసెంబర్19:**

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతున్నదని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని, బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు. సైబర్ నేరాలలో అధికంగా బాగా చదువు కున్న వారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా




ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు. మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లను రెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్ పెట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇంట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో నిర్దేశించిన ప్రగతిని సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ విస్తరణ (ఆయిల్ పామ్ సాగు) పథకంను జిల్లాలో సకాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన 4250 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులను గుర్తించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించడం తో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై అవగాహన కల్పించి సాగుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.ప్రతి క్లస్టర్‌లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి తమకు నిర్దేశించిన 35 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలన్నారు.మండలాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు లాభాలను రైతులకు వివరించి, సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా సాగుదారులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 22 నుండి మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలని నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూయజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ నంబర్‌ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే నివెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.



వ్యవసాయ శాస్త్రవేత్తలు రెకమెండ్ చేసిన ఎరువులు,కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు.ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారు.యూరియా బుక్ చేసుకున్న రైతులు జిల్లా లో ఎరువులు దుకాణం లో ఐనా యూరియా బస్తాలు కొనుగోలు చేయ వచ్చునని ఆన్నారు ఈ నేపథ్యంలో మండల మరియు క్లస్టర్ స్థాయి వ్యవసాయ అధికారులకు యాప్ వినియోగంపై అవగాహన మరియు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అను రాధ , జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు గారు, ఆయిల్ పామ్ కంపెనీ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం వెల్ బేబీ షో

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మందమర్రి ఏరియా డీ.జీ.ఎం పర్సనల్ అశోక్ ప్రకటన ద్వారా తెలిపారు. ఏరియా స్థాయి వెల్ బేబీ షో కార్యక్రమం శనివారం పట్టణంలోని కే.కే డిస్పెన్సరీ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందమర్రి ఏరియాలో ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలు ఇందులో పాల్గొనేందుకు అర్హులు అని అన్నారు.



# స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్థ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక గ్రామ పంచాయతీల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం నియోజకవర్గంలో సుమారు 85 శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వంద్రికల్, తిప్పారం, సాతెల్లి, కారక్వడి, మల్లాయిపల్లి, ఎల్లమ్మ తండా, జగదాంబ తండా, కానాపూర్, రాంపల్లి స్కూల్ తండా, పరమల్ల మాలోత్ తండా, మాలోత్ సాంగ్యానాయక్ తండా, మొంబాజిపేట్, భ్రమణపల్లి, లింగంపల్లి కలాన్.... మరియు ఇతర గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లులి ఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలుతెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు ప్రజల తీర్పుతో గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందనిలి, అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ,ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు, గౌరవం



లభించిందనిలి, తెలిపారు. ఎమ్మెల్యే కార్యకర్తలకు ఇచ్చిన మాటను నిలబె ట్టుకుంటూ మా అందరిని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా గెలుపు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రావ ంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి చొర వతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తమ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# మహిళా అదృశ్యం కేసు నమోదు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన హరిత మరియు అనిల్ దంపతులకు ఇద్దరు కొడుకులు సంతానం ఇరువురు భార్యాభర్తలు గత కొన్ని రోజుల నుండి చిన్న చిన్న విషయాలకు గొడవలు పడుతున్నారు ఈ నెల తేదీ 18వ తేదీ నాడు కూడా ఉదయం పూట ఇరువురు భార్యాభర్తలు ఏదో చిన్న విషయం గొడవపడినారు ఆ తర్వాత అదే రోజు 10:30 గంటలకు హరిత బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లి సాయంత్రం అయినా కూడా ఇంటికి తిరిగి రాలేదని తనకోసం ఎక్కడ వెతికిన తన ఆచూకీ దొరకక పోవడంతో ఎల్లారెడ్డి పిఎస్ కు హరిత భర్త ఆయన అనిల్ వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపినారు.

# కుల సంఘాల ఆధ్వర్యంలో రేణుక సంజీవ్ యాదవ్ కు ఘన సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

గాంధారి నూతన సర్పంచ్ గా గెలిచిన మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ గారికి పద్మశాలి, యాదవ, విశ్వబ్రాహ్మణ, మేస్త్రీలు అన్ని కుల సంఘాలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరైన సర్పంచ్, వార్డు మెంబర్ లను చిరు సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీను, కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..









# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- ఎస్ పి ఈ యాక్ట్ 1976 చట్టాన్ని పునరుద్ధరించాలి**

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ కామారెడ్డి. శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ (ఎస్ పి ఈ యాక్ట్ 1976) ని పునరుద్ధరించాలని శుక్రవారం కామారెడ్డి కార్మిక శాఖ కార్యాలయం(కలెక్టర్ కార్యాలయం మెయిన్ గేటు) ముందు మెడికల్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ ధర్నా. 4 కొత్త కార్మిక చట్టాల వలన దేశం లో ఉన్న కార్మిక వర్గానికి మరియు మెడికల్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ తీవ్ర అన్యాయం జరుగుతుందని, మరియు యూనియన్ ఏర్పాటు చేసుకొనే హక్కు ని, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాసేలా ఈ చట్టాలు ఉన్నాయని అలాగే మెడికల్సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్ పి ఈ యాక్ట్ 1976 కూడా రద్దు చేయడంతో దేశ వ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్ రిప్రెజెంటేటివ్స్ కి ఫారం లో అప్పాయింట్మెంట్ లెటర్ రాకపోవడం,కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటీ చట్టం, ఇలాంటి ఎన్నో చట్టాలు అమలు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు,

కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ యాక్ట్ 1976) ని యాదవిధిగా అమలు పరిచేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని, అలాగే ఈ చట్టాలు తయారు చేసే సమయం లో యూనియన్ గా తామిచ్చిన సలహాలు, సూచనలు పొందుపరచాలని, అలాగే ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలకు అనుగుణంగా రూల్స్ రూపొందిస్తే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ ( యాక్ట్ 1976 చట్టం ఆధారంగా తాము గత ప్రభుత్వానికి ఇచ్చిన



సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని వాటిని యధావిధిగా పొందుపరచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి కి జిల్లా కార్మిక శాఖ అధికారుల ద్వారా వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, అలాగే నిన్న అనగా డిసెంబర్ 18న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 చట్టాన్ని పునరుద్ధరించాలని, మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి చట్ట భద్ధమైన పని విధానాలను రూపొందించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేలాది మందితో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్ రాష్ట్ర సబ్ యూనిట్ నాయకులు కామారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రవీంద్ర చారి .ఉపాధ్యక్షులు మహేంద్ర రెడ్డి. సెక్రటేరి ప్రేమ్ కుమార్. జాయింట్ సెక్రెటరీ సంతోష్ కోశాధికారి జన్రాజ్ మరియు 120 మంది మెడికల్ రిప్రెజెంటేటివ్స్ పాల్గొన్నారు.

# సాతెల్లి సర్పంచ్ రాధా నాగరాజుకు - ఎమ్మెల్యే మదన్ మోహన్ సత్కారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

సాతెల్లి గ్రామ సర్పంచ్గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాధా నాగరాజు శుక్రవారం హైదరాబాదులోనీ ఎమ్మెల్యే మదన్మోహన్ నివాసంలో సర్పంచ్ రాధా నాగరాజు, పాలకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నుంచి అందిన బలపాటు, గ్రామ ప్రజల విశ్వాసం తమ విజయం కారణమని రాధా నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రాధా నాగరాజును శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయాన్ని తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. సాతెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకం పెరుగుతున్నదంటే ఇది ప్రజాస్వామ్యానికి ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైలారం భాను, వార్డు మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, యూత్ అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రభంజనం! ఎల్లారెడ్డిలో కాంగ్రెస్‌కు 46 ఏకగ్రీవాలతో రాష్ట్రంలో నంబర్ వన్

**- 209లో 180 స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్‌కు గ్రామస్తుల ఘన మద్దతు**

**- ప్రజల విశ్వాసమే పార్టీ బలం మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**- అభివృద్ధి, సంక్షేమానికి జై కొట్టిన తీర్పు ు సర్పంచ్‌లకు రఫీయొద్దీన్ శుభాకాంక్షలు**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయం ప్రజల నమ్మకం, ఆశల ప్రతిబింబం అని టి.పి.సి.సి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ 46 ఏకగ్రీవాలు సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం, అలాగే మొత్తం 209 స్థానాలకు పోటీ చేసి 180 స్థానాలు కైవసం చేసుకోవడం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి మద్దతు తెలిపే తీర్పు ఇచ్చారని, ఈ విజయంతో కాంగ్రెస్ నాయకత్వం మీద ఉన్న బాధ్యత మరింత పెరిగిందని రఫీయొద్దీన్ అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి విజయకేతనానికి సిద్ధం చేసిన



నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం అని, గ్రామ స్థాయిలో వచ్చిన ఈ మద్దతు భవిష్యత్తులో ప్రజాసేవకు మరింత ప్రేరణగా నిలుస్తుందని రఫీయొద్దీన్ స్పష్టంచేశారు.

# స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్థ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక గ్రామ పంచాయతీల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం నియోజకవర్గంలో సుమారు 85 శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వంద్రికల్, తిప్పారం, సాతేల్లి, కారక్వడి, మల్లాయిపల్లి, ఎల్లమ్మ తండా, జగదాంబ తండా, కానాపూర్, రాంపల్లి స్కూల్ తండా, పరమల్ల మాలోత్ తండా, మాలోత్ సాంగ్యానాయక్ తండా, మొంబాజిపేట్, భ్రమణపల్లి, లింగంపల్లి కలాన్.... మరియు ఇతర గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబ ర్లులి%శ్రీ% ఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు ప్రజల తీర్పుతో గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందనిలి, అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ,ఎమ్మెల్యే మదన్ మోహన్



నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు, గౌరవం లభించిందనిలి, తెలిపారు. ఎమ్మెల్యే కార్యకర్తలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మా అందరిని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా గెలుపు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి చొరవతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తమ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# ఎల్లారెడ్డి బందులో పాల్గొన్న నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

సోమార్పేట్‌లో జరిగిన అమానుష ఘటనను నిరసిస్తూ ఎల్లారెడ్డి పట్టణంలో అఖిలపక్ష నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శన ఎమ్మార్వో ఆఫీస్ వరకు కొనసాగిందిబాధితులకు న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, మాజీ జెడ్పిటి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ పాల్గొన్నారు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు క్రిస్మస్ సెలబ్రేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి(మర్కల్) నందు సెమి క్రిస్టమస్ సెలెబ్రేషన్స్ ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు క్రీస్తు ను గురించిన ఆట పాటలు, వాక్యం నృత్యాలతో ఆకట్టుకున్నారు. మరియు క్రీస్తు జననం ను గురించిన నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే. వనజ, కల్చరల్ కమిటీ మెంబెర్స్ నేహా, నవనీత, షారోన్ లతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, కార్యక్రమన్ని విజయవంతం చేశారు.




## నేషనల్ కుంగపు డో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ షేక్ అక్బరుద్దీన్ కి సన్మానం

**- టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ పేద కుటుంబానికి చెందిన తాజుద్దీన్ కుమారుడు అక్బరుద్దీన్ అతి చిన్న వయసులోనే నేషనల్ కుంగపు డో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ షేక్ అక్బరుద్దీన్ కి సన్మానం చేసి 10,000 రూపాయల బహుమానం అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,అలాగే బ్లాక్ బెల్ట్ రెండవ బహుమతి మూడవ బహుమతి,ఆయస్ సిద్ధిఖ, అయాజ్ అరఖాన్,ప్రతి ఒక్కరికి అక్షరాల 2000/- చొప్పున ఇచ్చారు వారు మాట్లాడుతూ మన కామారెడ్డి అబ్బాయి నేషనల్ ఆడడం చాలా అదృష్టకరమైన విషయం తెలియజేశారు ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు,జాహెరా బేగం, జూలూరి సుధాకర్, సలీం, తాటి ప్రసాద్, సాయిబాబు, రంగా రమేష్ గౌడ్,వేణుగోపాల్,డబల్ బెడ్ రూమ్ అధ్యక్షులు తాజుద్దీన్, అధ్యక్షులు రాజు, సెక్రటరీ హైమద్, జాయింట్ సెక్రటరీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## 5 లక్షల 50 వేల విలువ గల 3 ఎల్వోసిలు మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు వురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్ష ణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపి ంచారు




**ఎల్ఓసి లబ్ధిదారులు వీరే**

రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన పుట్ట దేవయ్య కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు,జగిత్యాల జిల్లా కథాలపూర్ మండలం పెగ్గర్ల గ్రామానికి చెందిన కొండెట్టి సత్తమ్మ కు 1 లక్షల 50 వేలు,బొమ్మెన గ్రామానికి చెందిన గొల్లపల్లి నవీన్ కు 1 లక్ష 50 వేలు రూపాయలు మంజూరి చేయించారు. కాగ అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్ స్టిట్యూట్ రామచంద్ర మిషన్ బృందం అధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతు ప్రపంచ ధ్యాన దినోత్సవంలో భాగస్వామి కావాలని కోరుతు శాంతి, కరుణ మరియు ఐక్యత కోసం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఏకమవుతున్నారు అని అన్నారు. ఒకే ప్రపంచం ఒకే హృదయం పిలుపుతో ధ్యానం గురువు దాజీ ఆదివారం రాత్రి 8 గంటలకు యుట్యూబ్ ఛానల్ ద్వారా గైడెడ్ ధ్యాన సెషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ, అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి విజయం సాధించిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల సన్మాన సభకు జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు , కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి , కలిసి పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి . ఈ కార్యక్రమంలో బీబీ పాటిల్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్ గారు,డాక్టర్ మర్రి రామ్ రెడ్డి , గద్వాల్ జిల్లా ఇంచార్జ్ బాపురెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు , ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ. ..దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలని... గ్రామాలపై కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పెద్ద మొత్తం లో నిధులు వెచ్చి స్తున్నారని..ఇందుకు ఉదాహరణ...కేంద్ర ప్రభుత్వం పంచాయతీ నిధులు నేరుగా గ్రామపంచాయతీ బ్యాంకు అకౌంట్లోకి... చెల్లిస్తున్నారని ఓపేర్కొ న్నారు... రాష్ట్ర ప్రభుత్వం... కేవలం నామ మాత్రం నిధులు మాత్రమే చెల్లిస్తుందని...కాబట్టి గ్రామాలపై కేంద్ర ప్రభుత్వం... ప్రత్యేక శ్రద్ధతో... ఉందని తెలిపారు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అభ్యర్థి ఇక్కడ నిరుత్సా పడుద్దని.. దగ్గరలోనే... మరో స్థానిక ( ఎంపిటిసి , జడ్పిటిసి) ఎన్నికలు ఉన్నా యని... అప్పుడు... పార్టీ పరంగా ముఖ్యంగా కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో గౌరవం, లభిస్తుందని స్పష్టం చేశారు... ఎందుకు ఉదాహరణ నిన్నటి రోజు జాతీయ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా... ప్రజల్లో ఉండే సామాన్య కార్యకర్తగా ఎదిగి... అనేకసార్లు ఎమ్మెల్యే ఎంపీగా ఎన్నికైన అతి సామాన్య కార్యకర్త అతిపిన్న వయస్కులు నితిన్ నబీన్ గారు ఒక అధికార జాతీయ పార్టీకి ఎంపిక కావడం



మామూలు విషయం కాదని..ఎంతో నీతి, నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టి జాతీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని తెలిపారు.గత టిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని... ప్రస్తుతం ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అందు లో భాగంగా పంచాయతీ ఎన్నికల్లో గణనీ యంగా సర్పంచ్ అభ్యర్థులు గెలిపించిన గణాంకాలు చూస్తే ఇది స్పష్టమవుతుందని పైడి ఎల్లారెడ్డి పేర్కొన్నారు..కాబట్టి ఎట్టి పరిస్థితులో జెడ్పిటిసి ఎంపిటిసి ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని.. నాయ కులకు కార్యకర్తలకు సూచించారు.. అనం తరం సర్పంచ్, ఉప సర్పంచ్ గా మరియు వార్డ్ మెంబర్గా నియోజకవర్గంలో గెలిచిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరిం చారు..ఈ కార్యక్రమంలో వివిధ మండలా ధ్యక్షులు మరియు 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్థ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక గ్రామ పంచాయతీల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం నియోజకవర్గంలో సుమారు 85 శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధి పత్యం కొనసాగింది.ఈ నేపథ్యంలో కాంగ్రె స్ పార్టీకి చెందిన వంద్రికల్, తిప్పారం, సాతెల్లి, కారక్వడి, మల్లాయిపల్లి, ఎల్లమ్మ తండా, జగదాంబ తండా, కానాపూర్, రాంపల్లి స్కూల్ తండా, పరమల్ల మాలోత్ తండా, మాలోత్ సాంగ్యానాయక్ తండా, మోంబాజిపేట్, భ్రమణపల్లి, లింగంపల్లి కలాన్.... మరియు ఇతర గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఉపస ర్పంచ్లు, వార్డ్ మెంబర్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలు వాలతో సత్కరించి అభినందనలు తెలి పారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్ని శలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు ప్రజల తీర్పుతో గౌరవం దక్కడం ఎంతో సంతో షంగా ఉందని, అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్, ఉపస ర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ,లిఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు,



గౌరవం లభించిందనితెలిపారు. ఎమ్మెల్యే గారు కార్యకర్తలకు ఇచ్చిన మాటను నిలబె ట్టుకుంటూ మా అందరిని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా గెలుపు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి చొరవతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తమ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించ వచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికా రులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థి తులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీ త్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియో గించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీ త్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజె క్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెన లు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశు ధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలక మని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహ కారం అందిస్తాయని తెలిపారు. అవస రమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నా రు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవి ంచకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అం శాలను కూలంకషంగా చర్చించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,



జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పిం చామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలి పారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహ కారం తో ఎటువంటి నష్టాలు లేకు ండా వరదలను ఎదుర్కున్నామని వివరిం చారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కామారెడ్డి జీఆర్ కాలనీ మరి యు కామారెడ్డి పెద్ద చెరువులో ప్రత్యక్షంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత అన్ని శాఖలు పూర్తి స్థాయిలో పాల్గొని, సమన్వయంతో వ్యాయామాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పరిశ్రమల శాఖ, అగ్ని మాపక శాఖ, పశుసంవర్ధక శాఖ, సాగు నీటి శాఖ, పిహెచ్ఎమ్ఈడీ, పంచా యతీ రాజ్, టీజీఎన్పీడీసీఎల్, పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఆర్డీవో, కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు హాజరయ్యారు.

## నూతనంగా వచ్చిన ఎరువుల యాప్ గురించి రైతులకు అవగాహన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం పరిధిలోని చంద్రగిరి మారుపాక నాంపల్లి తిప్పాపురం అయ్యరుపల్లి శాత్రాజుపల్లి వేములవాడ గ్రామాలలో నూతనంగా వచ్చిన ఎరువుల ఆప్ గురించి రైతులకు అవగాహన చేయడం జరిగింది. రేపు ఈ యాప్ ను గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు అధికారికంగా ప్రారంభించడం జరుగుతుంది. అయితే రైతులు ఇకనుంచి యూరియా కొనుగోలు చేయాలి అంటే ఈ ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే చేయాలి. దీని ద్వారా మండలం తో పాటు జిల్లాలోని అన్ని ఎరువుల కేంద్రాలు అనగా ప్రభుత్వ మరియు ప్రైవేటు దుకాణాల యొక్క పేర్లు మరియు వాటిలో నిలువ ఉన్న స్టాక్ కనబడుతుంది మరియు రైతులు అట్టి స్టాక్ ను బుకింగ్ చేసుకోవచ్చు. ఈ విధంగా బుకింగ్ చేసుకున్న తర్వాత ఇది ఒక రోజు వ్యాలిడిటీ ఉంటుంది. అయితే ఈ యాప్ ద్వారా వరికి రెండు బస్తాలు పత్తికి మూడు బస్తాలు మొక్కజొన్నకు నాలుగు బస్తాలు ప్రతి ఎకరానికి పరిమితి ఉంటుంది. రెండు బస్తాల కన్నా ఎక్కువ కావాలి అనుకుంటే ఒకసారి బుకింగ్ చేసుకుంటే మళ్లీ 15 రోజుల తర్వాతనే మళ్లీ బుకింగ్ చేసుకోవాలి. 5 ఎకరాల లోపు రెండుసార్లు 10 ఎకరాల లోపు మూడుసార్లు పది ఎకరాల పైన నాలుగు లేదా ఎక్కువసార్లు బుకింగ్ చేసుకోవాలి. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వ్యవసాయ విస్తరణ అధికారి ఇనామిల్ మరియు రాజు రైతులు పాల్గొన్నారు.

# మల్యాలపల్లి పరిసరాల్లో పులి సంచారం ఆనవాళ్లు





- డప్పు చాటింపులతో గ్రామాల్లో హెచ్చరికలు
- అప్రమత్తంగా ఉండాలి: అటవీ శాఖ సూచన

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 19:**

మల్యాలపల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న బీపీఎల్ భూముల్లో, ఎన్ టి పి సి పైప్‌లైన్ మార్గం వెంబడి పులి అడుగుల ఆనవాళ్లు బయటపడటం స్థానికంగా కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి పులి సంచారం ఉండవచ్చన్న అనుమానంతో పరిసర గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. మల్యాలపల్లి, బద్రిపల్లి, రైల్వే స్టేషన్ సమీప ప్రాంతాలు, కుందనపల్లి తదితర గ్రామాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో అవసరం లేకుండా బయటకు రావద్దని, అడవి ప్రాంతాలకు, పొలాలకు ఒంటరిగా వెళ్లవద్దని హెచ్చరించారు.



### డప్పు చాటింపులతో ప్రజలకు హెచ్చరిక..

పులి సంచారం అనుమానం నేపథ్యంలో గ్రామ ప్రజలకు సమాచారం చేరవేయడానికి అటవీ శాఖ అధికారులు డప్పు చాటింపులు ఏర్పాటు చేశారు. గ్రామ వీధుల వెంట డప్పు చాటింపుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తూ, జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. పులి సంచారం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని, భయాందోళనకు లోనుకాకుండా అటవీ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని డప్పు చాటింపుల ద్వారా తెలియజేశారు.

### గ్రామ ప్రజలతో సమావేశం

ఈ సందర్భంగా మల్యాలపల్లి గ్రామ ప్రజలతో అటవీ అధికారులు మాట్లా డుతూ,' 'పులి సంచారం ఉన్నట్లు అను మానం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. చిన్నపిల్లలను ఒంటరిగా వదలకూడదు. పశువులను రాత్రి వేళల్లో కొట్టాల్లో సురక్షితంగా ఉంచాలి. ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి" అని సూచించారు.

### పర్యవేక్షణ పెంపు..

పులి కదలికలపై నిఘా పెంచినట్లు, అటవీ సిబ్బంది గస్తీ చర్యలను మరింత కఠినతరం చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అటవీ శాఖ అన్ని చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనకు లోనుకాకుండా, అటవీ శాఖ సూచనలను పాటిస్తూ సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు జి.కొమురయ్య డివైఆర్ఓ, పి.దేవదాస్ డివైఆర్ఓ,ఎఫ్ ఎస్ ఓ డి.రహమతుల్లా ఎఫ్ఎస్ఓ,ఎస్.మేఘరాజ్ ఎఫ్ బి ఓ,ఆర్.వర ప్రసాద్ ఎఫ్ బి ఓ,శ్రీనివాస్, శేఖర్,మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలిపే అసెంబ్లీ ఎన్నికలకు పునాది రాయి

- బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి కార్యకర్తలకు పిలుపు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తేనే, భవిష్యత్తులో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గెలుపు సులభతరం అవుతుంది" అని బీజేపీ రాష్ట్ర నేత పైడి ఎల్లారెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరింత కష్టపడి పనిచేసి బీజేపీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిన్నరాజులు, జిల్లా ఇన్చార్జ్ విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, రంజిత్ తదితర ముఖ్య నేతలు పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.




# ఆదివారం గిరిజన ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం మందమర్రి ఏరియా బ్రాంచ్ ఎన్నికలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆంగోతు రవి నాయక్, సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు వాంకోడోత్ శివ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సీ.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణ మూర్తి సమక్షంలో ఎన్నికలు జరుగుతాయి అని తెలిపారు. మందమర్రి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి గిరిజన ఉద్యోగులందరు హాజరై నూతన కమిటీని ఎన్నుకోవాలని కోరారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్,డిసెంబర్19 (నీలగిరి వార్త )**

ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధి కారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్ కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజ రయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరు కానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# అక్రమ మద్యం స్వాధీనం

**మంత్రాలయం, డిసెంబర్ 19 (నీలగిరి వార్త )**

మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్ర నగర్ కాలనీకి చెందిన ఈడిగ జయరాముడు ఎలాంటి అనుమతులు లేకుండా తన ఇంటిలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతో ఎస్ఐ మల్లికార్జున, కానిస్టేబుల్ రాముడు, సురేంద్ర, గోపి, నాగేశ్వర రెడ్డి, జామీర్ బాష తో కలిసి దాడి చేసి భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో 180 ఎంఎల్ బాటిళ్లు 83, 90 ఎంఎల్ బాటిళు 90 మొత్తం 173 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విలువ బహిరంగ మార్కెట్ లో దాదాపు 30 వేల నుంచి 40 వేలు ఉంటుందని పోలీసు అంచనా వేశారు. అనంతరం వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. గత రెండు రోజుల క్రితం తన భార్య ఈడిగా శారద ను అక్రమ మద్యం కేసులో రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా మద్యాన్ని అమ్మితే కేసులు నమోదు చేస్తామని సిఐ.రామానుజులు హెచ్చరించారు.



# వికారాబాద్ జిల్లాలో దారుణం

- కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
- ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేధింపులు
- దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు

**వికారాబాద్,డిసెంబర్19 (నీలగిరి వార్త )**

వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు.

# ప్రజావాణితో సమస్యలకు పరిస్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి

**హైదరాబాద్,డిసెంబర్19 (నీలగిరి వార్త )**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# ఆధార్ ప్రత్యేక క్యాంపులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లోని గజ్జరం హైస్కూల్ లోను, మలకపల్లి హైస్కూల్ నందు ఆధార్ ప్రత్యేక క్యాంపులు లు నిర్వహిస్తున్నట్టు తాళ్లపూడి ఎంపిడివో వేణు గోపాలరెడ్డి పేర్కొన్నారు. ఈ ఆధార్ క్యాంప్ లను వినియోగించు కోవాలని అన్నారు. ఈ నెల 22 నుండి 24 వరకు ఉదయం 10 నుండి 5 గంటల వరకు గజ్జరం లో కె.భవాని ప్రశాంత్, మలకపల్లి లో కె.ఎం.రమణ ఆధార్ కార్యక్రమ కో.ఆర్డినేటర్లు గా ఉంటారని తెలిపారు.



# ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

- రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,డిసెంబర్ 19 (నీలగిరి వార్త )**

రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# మెడికో విద్యారుణం కోసం ఇల్లు తాకట్టు

- మాజీమంత్రి హరీష్ రావు పెద్దమనసు

**సిద్దిపేట,డిసెంబర్19 (నీలగిరి వార్త )**

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని హామీగా పెట్టి రుణం ఇప్పించారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ.7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు దృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు. హరీస్ రావు చొరవతో తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# ఇసుక తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక పరిధి లోకి వచ్చే లంక భూములు లో ఇసుక తవ్వకాలకు శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. రీచ్ సర్వే నెం 165 లో 5.7 హెక్టార్లు, సర్వ్ నెం 134/2,3 లో.6.78 హెక్టార్ల లలో ఇసుకు తవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. తూర్పు గోధావరి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం.లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. శంకర్రావు, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ రాజా రమేష్ ప్రేమ కుమార్, మైనస్ ఏ.డి ఫణి భూషన రెడ్డి హాజరయ్యారు. కన్సల్టెంట్ రామలింగయ్య మైనింగ్ నిబంధనలు, తవ్వకం విధానాలను సభకు తెలిపారు. తాళ్లపూడి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఇసుక డ్రెడ్జింగ్, రోడ్ ప్రక్క నిల్వల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపణ చేశారు. ఓవర్ లోడ్ వల్ల రోడ్ పై ఇసుక పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరొకరు ఆరోపించారు. లారీ ల మీద గ్రీన్ మెట్ వేయాలి అని అధికారులు వెల్లడించారు. మత్స్యకారులు మాట్లాడుతూ చేపలు వేట కు యిబ్బంది కలుగుతుందని, స్థానిక గ్రామాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టా భూమి లో టన్ను 150 కి అమ్మలని అధికారులు తెలిపారు. పర్యావరణ, మైనింగ్ నిబంధనలు పాటించే తవ్వకాలు జరగాలని అధికారులు అన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ ప్రతినిధి కె. రామకృష్ణ, వి.ఆర్.ఓ విజయ కుమారి పాల్గోన్నారు.



# ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ డే నిర్వహించారు నియోజకవర్గం నుండి ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ పలు సమస్యలతో 12 వినతి పత్రాలను అందించారు. పింఛన్లు కొరకు, రెవిన్యూ సమస్యలు, వీధి దీపాలు, కరెంటు స్తంబాలు వేయాలని ఇచ్చిన వారి సమస్యల తక్షణ పరిస్కారం దిశగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , కంఠమణి రామకృష్ణ , అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు, అర్జీల రామకృష్ణ , కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బేతిన నారాయణ , జనసేన పార్టీ నాయకులు చౌటుపల్లి శివ కాంతరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన జిల్లా కౌన్సిల్ సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో ఈనెల 21 వ తేదీన యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నాలుగవ నూతన కౌన్సిల్ సమావేశం తాళ్ళపూడి మండలం బల్లిపాడు లోని కాకర్ల కళ్యాణ మండపంలో జరుగనున్నట్లు ఉపాధ్యాయులు కార్యకర్తలు అందరూ హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్ కోరారు. కాగా ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడుతూప్రభుత్వం వెంటనే సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మండల శాఖ అధ్యక్షులు బి.శంకర్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులకు సెలవుల సమస్యను పరిష్కరించాలని, పదవ తరగతి కార్యాచరణ ప్రణాళికలో ఆదివారాలు, పండగ సెలవులు మినహాయించాలని, 2025 బదిలీలలో రిలీవ్ కాని వారిని రిలీవ్ చేయాలని, ఆర్థిక బకాయిలను చెల్లించాలని, జీవో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా ఆడిట్ మెంబెర్ ఎం. రవి, ప్రధాన కార్యదర్శి టి. క్రాంతికుమార్, కోశాధికారి టి. వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. విజయబాబు, సీఎచ్. శ్రీనివాస్, ఎఫ్.డబ్ల్యూ ఎస్ సెక్రటరీ డి.రాము తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయం నూతన ఎస్సై మల్లికార్జున ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

**మంత్రాలయం, డిసెంబర్ 19 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ముందుగా ఎస్ఐ మల్లికార్జున ను శాలువాతో పూలదండతో సత్కరించారు. అనంతరం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల రంగన్న అలియాస్ నేపాల్ ఎస్సై తో మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే బాధితులకు తగు న్యాయం చేయాలని వారిని కోరడం జరిగింది. అలాగే శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవడానికి కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తాదులు వస్తుంటారు. భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అలాగే మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉన్నది కావున వాటి మీద దృష్టి ఉంచి సమస్యలను పరిష్కరించాలని వారిని కోరడం జరిగింది. వీటన్నిటికీ ఎస్సై మల్లికార్జున స్పందిస్తూ తమ వంతు సహకారం ప్రజలకు, మంత్రాలయానికి వచ్చే భక్తులకు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన సానుకూలంగా స్పందించారనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతి రాజు, రవి కుమార్, దివాకర్, రోహిత్, రాజు, యేసు, లోకేష్, గుండుపోగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోపణ నేపథ్యం లో కూటమినేతల ప్రతిస్పందన

**మార్కాపురం డిసెంబర్ 19**
**నీలగిరి వార్త ప్రతినిధి**

వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్. మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాలను వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్‌కు అందించడంతో కూటమి నేతల వెన్నులో వణుకు పుడుతోందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ సంతకాల సేకరణతో ప్రజాభిప్రాయం కూటమి సర్కార్ నిర్ణయానికి ఎంతగా వ్యతిరేకంగా ఉందో ఈ సంతకాల సేకరణతో స్పష్టమైందని,అందుకే ముఖం చూపించుకోలేని కూటమి పార్టీల నేతలు జగన్ ను విమర్శిస్తున్నారని అన్నారు ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోలేరని చేసిన తప్పును ఒప్పుకొంటేనే రాష్ట్ర ఓటర్లు శాంతి స్తారని ఆయన సూచించారు.మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణ కుంభకోణం జగన్ బయటకు తీసుకొస్తే ఇక ప్రజలకు ముఖం చూపించలేమన్న ఉద్దేశంతోనే కూటమి నేతలు ప్రతిఘాత చర్య తప్పించుకోవచ్చని భావిస్తున్నారని ఆయన విమర్శించారు.జగన్ పై ప్రతిస్పందన దాడి చేసి ప్రజల ప్రకోపం నుంచి తప్పించుకోవచ్చని కూటమి నేతలు భావిస్తే అది భ్రమే అవుతుందన్నారు.జగన్ ఏం చేశారు అని కూటమి నేతలు పదే పదే విమర్శలు చేస్తున్నారని,తమ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఏం చేశారో ఎలాంటి ఘనతలు సాధించారో ప్రజలు గుర్తించారని తెలిపారు.కానీ కూటమి నేతలు ఇంకా గుర్తించకపోవడం శోచనీయమన్నారు.ఐదేళ్లు పాలించిన జగన్ ను పదే పదే ఏ సాధించారు అని ప్రశ్నించే కూటమి నేతలు టీడీపీ అధికారంలో ఉన్న పద్నాలుగేళ్ల కాలంలో ఏం సాధించారో చెబితే బాగుంటుందని ఆయన హితవుపలికారు.టిడిపి సూపర్ సిక్స్ నమ్మి మోసపోయిన ఏపీ ప్రజలు ఆశలన్నీ వైసిపి పైనే పెట్టుకున్నారని ఆయన తెలిపారు.కూటమి సర్కార్ పథకాలు పేర్లు మార్చడం తప్ప ఇప్పటి వరకు చేసిందేమో చెప్పాలని ఆయన. పోటీకి పిలుపు ఇచ్చారు



# శ్రీ సాయి స్ఫూర్తి ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి లో గల శ్రీ సాయిస్ఫూర్తి ఆస్పత్రి నందు రెండవ రోజు కూడా చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని కొనసాగించారు. ముఖ్యంగా 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత క్యాంప్ నిర్వహించటం తో చుట్టూ ప్రక్కల స్కూల్స్ నుండి పిల్లలు ఈ శిబిరానికి వచ్చి వైద్య పరిక్షల నిర్వహించుకున్నారు. వివిధ విభాగాల డాక్టర్లు హాజరయ్యారు ఆస్పత్రి మేనేజర్ ఎల్.సుధీర్ పాల్గొన్నారు.



# భవ్య యాజమాన్యం 104 ఎం. ఎం. యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి

**మార్కాపురం డిసెంబర్ 19**
**నీలగిరి వార్తా ప్రతినిధి.**

రాష్ట్ర 104ఉద్యోగుల సమస్యలను అధికా రులకు తెలియజేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరి గింది. వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేసుకుంటూ డ్యూటీ ఎక్కించాలి 104 ఉద్యో గులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతా లు పూర్తిస్థాయిలో అమలు చేయాలి. 104 ఉద్యోగులకు గతంలో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలి. పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలి భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు పే స్లిప్పులు నియామక పత్రాలు,ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగర్, ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.గత అరబిందో యజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగుల అందరికీ న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి.పైన తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు పై అధికారులకు పంపించమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.










# మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గం కలుపుదల కోరుతూ కలెక్టర్‌కు వేయి సంతకాల పత్రాల సమర్పణ

**మార్కాపురం డిసెంబర్ 19 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం జిల్లా విద్యావంతుల మరియు మేధావుల వేదిక ఆధ్వర్యంలో కోర్టు సెంటర్ నుండి ర్యాలీ తో సబ్. కలెక్టర్ ఆఫీస్ వరకు వెళ్లి దర్శి నియోజకవర్గం ను మార్కాపూర్ జిల్లాలో కలపాలని కోరుతూ అభ్యర్థి స్తూ.. సుమారు 1116 అర్జీలు మరి యు వెయ్యిసంతకాల ప్రతులను సబ్. కలెక్టర్ కు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఓరుగంటి మల్లిక్ మరియు అన్నపురెడ్డి వీరారెడ్డి అందే నాసరయ్య తదితరులు పాల్గొన్నారు ర్యాలీని విజయవంతం చేశారు.



# వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా మార్కాపురం బస్టాండ్‌లో ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వినియోగదారుల సదస్సు

**మార్కాపురం డిసెంబర్ 19 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా మార్కాపురం బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వినియోగదారుల సదస్సు ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సింహులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ పాల్గొని ప్రశంగిస్తు బస్టాండ్ లో సలహాలు మరియు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని మరియు బస్సు వేళలను ఎంక్వయిరీ కి టెక్నాలజీతో చెప్పే విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రయాణికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ప్రయాణికుల సంఘ అధ్యక్షులు ఆర్కేజీ నరసింహం మాట్లాడుతూ బస్టాండ్లో వసతులు కల్పించాలని కోరారు. బిజెపి కృష్ణారావు మాట్లాడుతూ పల్లె ప్రాంతాలకు బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు అందిస్తున్న రవాణా సేవలను మరింత మెరుగు పరచేందుకు వినియోగదారుల సూచనలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రయాణికులు తమ హక్కులను తెలుసుకొని, ఎటువంటి సమస్యలు ఎదురైనప్పటికీ సంబంధిత అధికారులకు తెలియ జేయాలని సూచించారు.బస్సు ప్రయాణ సమయంలో భద్రతా చర్యలు, టికెట్ విధానం, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్టీసీ సేవలపై ఫిర్యాదులు, సూచనలు తెలియజేయడానికి ఉన్న మార్గాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, అధికారులు, సిబ్బంది పాల్గొని వినియోగదారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉండటంతో భవిష్యత్తులో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన దర్యాప్తు చేపట్టిన పోలీసులు



నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.



## ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్

ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

## మెగా ఫ్యాన్స్‌తో అనిల్ రావిపూడి మీట్ అండ్ గ్రీట్

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి నుండి వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కనుకాగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది మన శంకర వరప్రసాద్ గారు.ఈ నేపథ్యంలో మెగాస్టార్ అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి. ఫ్యాన్స్ కి గిఫ్ట్ హ్యాంపర్లు తో పాటు నూతన సంవత్సర క్యాలండర్స్, మనశంకర వరప్రసాద్ టీ షర్ట్స్..పెన్ తో పాటు స్వీట్స్ మరికొన్ని మరికొన్ని బహుమతులు అందజేశారు. సినిమాకు సంబందించిన ముచ్చట్లతో పాటు ఇతర విశేషాలను కూడా ఫ్యాన్స్ తో పంచుకున్నారు మేకర్స్. అలాగే మెగాస్టార్ చిరు నుండి వింటేజ్ కామెడీ సినిమా వచ్చి చాలా కాలం అయింది ఇప్పుడు అలంటి సినిమాను ఇస్తున్నందుకు దర్శకుడు అనిల్ రావిపూడికి అభినందనలు తెలిపారు. వింటేజ్ స్టైల్ చిరు కామెడీ టైమింగ్ కు అనిల్ రావిపూడి మేకింగ్ కలగలిపి మన శంకర వరప్రసాద్ గారు సూపర్ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.






## దరుంధర్ కలెక్షన్ల వర్షం -నెట్‌ప్లిక్స్‌లో భారీ ఆఫర్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ప్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ప్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ప్లిక్స్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.